APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 80 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## అటు కరవు, ఇటు వరదలు



- ఇంకిపోతున్న భూగర్భజలాలు
- ప్రపంచానికి నీటి గండం: డబ్ల్యూఎంఓ హెచ్చరిక
- భూమిపైన అన్ని ప్రధాన గ్లేసియర్స్ వేగంగా మంచును కోల్పోతున్నాయి
- ఐక్యరాజ్యసమితి డబ్ల్యూఎంఓ ఆందోళన
- కూడా అడుగంటిపోతున్నాయని స్పష్టం
- ఆసియా, ఆఫ్రికాల్లోనే పెను విపత్తులు సంభవిస్తున్నాయని హెచ్చరిక!

# పేదలకు వైద్య భరోసా

- ప్రభుత్వాసుపత్రిలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్
- పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం
- పేద, మధ్యతరగతి రోగులకు ప్రభుత్వాసుపత్రి ఆరోగ్య భరోసా
- కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు
- ఈ క్రమంలో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు



**అమరావతి**

ప్రాణం మీదికి వచ్చినప్పుడు ప్రాణం నిలబెట్టే వైద్యం అందితే అదే అసలైన వైద్య భరోసా. ఇదే లక్ష్యంతో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలని కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అత్యాధునిక సదుపాయాలు, అత్యుత్తమ వైద్య సిబ్బందితో పేదల ప్రాణాలు నిలబెట్టేందుకు కృషి చేస్తోంది. క్రిటికల్ కేర్ యూనిట్‌లు ఏర్పాటు చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలు కాపాడేందుకు యత్నిస్తోంది. రాజమహేంద్రవరంలో విశాల వాతావరణంలో అధునాతన సాంకేతిక పరికరాలతో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వాసుపత్రిపై కథనం. విశాలమైన హాల్, - మిగతా3లో



## సెమీకండక్టర్ గ్లోబల్ హబ్‌గా భారత్

- ఆవిష్కరణలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు
- వేగంగా పెరుగుతున్న మౌలిక వసతులతో లాజిస్టిక్స్, తయారీ రంగాలకు కొత్త బలంగా మారింది
- భారత్‌లో తయారవుతున్న చిప్‌లు దేశంతో పాటు ప్రపంచ మార్కెట్లకు చేరుతున్నాయి



## దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత చాలా కీలకం

- ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు– దీటుగా బదులిస్తోంది
- దేశ భద్రత, సరిహద్దు సవాళ్ల విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి ఇకపై భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాదని వెల్లడి
- దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకం

## 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతకు కట్టుబడి ఉన్నాం

- అమెరికా ఆంక్షల బిల్లు ఆమోదంపై భారత్
- రష్యాపై ఆంక్షల బిల్లుకు ఆమోదంపై స్పందించిన భారత్
- ఆ బిల్లు గురించి తమకు అవగాహన ఉందన్న కేంద్ర విదేశాంగ శాఖ




# భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు



- టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీ
- మోదీ 25 ఏళ్ల ప్రజాప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం
- వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు
- వారణాసిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

**అమరావతి**

నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు, అలాగే మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని వారణాసిలో నిర్వహించిన 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ అందించిన సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 'వారణాసి––వాద్నగర్ సేవా యాత్ర చేపట్టారు. ప్రధాని మోదీ ప్రజా జీవితంతో ప్రత్యేక అనుబంధం ఉన్న వారణాసి, వాద్నగర్?ను అనుసంధానిస్తూ నిర్వహించే ఈ యాత్రలో యువత, ప్రజాప్రతినిధులు, సేవా ప్రతినిధులు భాగస్వాములు పాల్గొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం, సేవా భావం, సామాజిక బాధ్యత ప్రాధాన్యతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగా శ్రీ కాశీ విశ్వనాథుడిని దర్శించుకుని, అనంతరం రుద్రాక్ష్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్?లో సేవా యాత్ర ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానంపై కాశీలో 'సేవా సంకల్ప్ అభియాన్ ' కార్యక్రమం చేపట్టారు. వారణాసిలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్?నాథ్, కేంద్రమంత్రులు చిరాగ్ పాసవాన్, పంకజ్ చౌదరి, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్?తో కలిసి సీఎం - మిగతా3లో

## గడువు సమయానికి పోలవరాన్ని పూర్తి చేస్తాం

- పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి
- పోలవరం పూర్తి చేస్తాం.. ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తాం
- పోలవరం పూర్తయి ఉంటే, ఎల్ నినోను ఎదుర్కొనే వాళ్లం
- నాడు వైసీపీ నేతలు ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో జాప్యం చేశారు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**పోలవరం**

పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామనే నమ్మకాన్ని సీఎం చంద్రబాబు ప్రజలకు కల్పించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ హయాంలో ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేకపోయారు. అప్పట్లో వాళ్లు పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఎల్‌నినోను ఎదుర్కొని ఇలాంటి క్లిష్ట సమయంలో - మిగతా3లో

## గణేశ్ నిమజ్జనాలు.. డీజే వాహనాలను అడ్డుకోవద్దు

- వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతులు ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి
- అనుమతులు ఇవ్వకుండా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని సందేశాలు వస్తున్నాయన్న లోకేశ్
- ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని హోంమంత్రి, డీజీపీని కోరిన మంత్రి
- నిమజ్జనం సందర్భంగా ఒక్క డీజే వాహనాన్ని కూడా సీజ్ చేయొద్దని పోలీసులకు సూచన



తెలుగు స్వరం
సామాన్యుడి గుండె చప్పుడు
రాయల సీమ
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా



## అభినవ విశ్వకర్మ చంద్రబాబు..!!

మంత్రి కార్యాలయంలో ....మంత్రి సవిత చేతుల మీదుగా విశ్వకర్మ జయంతి వేడుకలు.
....నాడు అన్ని యుగాలకు విశ్వకర్మే స్ఫూర్తి...నేడు అభినవ విశ్వకర్మ బాబు.



# మైనార్టీల సంక్షేమం కోసం .... అనంతలో అసెంబ్లీ టీం!







అనంతలో... అసెంబ్లీ మైనార్టీ సంక్షేమ టీం..!!
....అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ పర్యటన.



**అనంతపురం సెప్టెంబర్ 17 తెలుగు స్వరం**

ఎస్కేయూలో వైస్-ఛాన్సలర్, అధికారులతో సమావేశం అయిన శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ.అనంత పురం శ్రీ కృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం లోని సెనెట్ హాల్‌లో మైనారిటీలకు రిజర్వేషన్ల అమలు నిమిత్తం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్, అధికారులతో సమావేశం అయిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్, కమిటీ సభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కాంట్రాక్టర్ ఐజాక్ బాషా.ఈ సమావేశంలో పాల్గొన్న ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ఎం.వి.ఆర్.జ్యోతి కుమార్, రిజిస్టర్ ఈ.రమేష్ బాబు, కన్వీనర్ సత్యనారాయణ, కమిటీ మెంబర్లు డా.ఐజాక్, డా.షాషావలి, ఇలియాస్, ఫణిత్ రాజ్, ఆర్ట్స్ ౘ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు, సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రామసుబ్బారెడ్డి, మైనార్టీ విద్యార్థులు, తదితరులు.

## ‘స్వచ్ఛతా హి సేవా’ లో భాగమవుదాం..!!

....ర్యాలీలో పాల్గొన్న... ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.
.....ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన నగరమే మా లక్ష్యం
...... ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ సాధ్యం.. ఎమ్మెల్యే దగ్గుపాటి
....స్వచ్ఛతా హి సేవాలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి.. ఎంపీ అంబికా.




**అనంతపురం, సెప్టెంబర్ 17 తెలుగు స్వరం.**

ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన నగరమే మా లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా గురువారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘స్వచ్ఛతా హి సేవా’ ర్యాలీలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్, అధికారులు, సిబ్బంది స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో కలిసి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పరిశుభ్రతపై టవర్ క్లాక్ వద్ద ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, వికసిత భారత్ లక్ష్యంగా పెట్టుకున్న ప్రధానమంత్రి మోదీ జన్మదినం సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 30రోజులపాటు వివిధ కార్యక్రమాలు ఉంటాయని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి 3వ శనివారం విభిన్నమైన కార్యక్రమాలు చేపట్టేలా చూస్తున్నారన్నారు. ఒక్కో శనివారం ఒక్కో థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కోటి 85లక్షల టన్నుల చెత్త పెట్టిపోతే దాన్ని తీసివేసే - మిగతా3లో

## దేశ ప్రజల గుండెల్లో మోడీ పదిలం..!!

......ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే...కందికుంట వెంకటప్రసాద్ ...
....స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని పారిశుధ్య కార్మికులను అభినందించిన ఎమ్మెల్యే.






**కదిరి, సెప్టెంబర్ 17 తెలుగు స్వరం ( బ్యూరో)**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా కదిరి పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల సేవలో ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రధాని మోదీస్వచ్ఛ భారత్ స్ఫూర్తితో నిర్వహిస్తున్న స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. - మిగతా3లో

# అభినవ విశ్వకర్మ చంద్రబాబు..!!

**పెనుకొండ సెప్టెంబర్ 17 తెలుగు స్వరం.** సువర్ణ లంకా నగరం, ద్వారక, ఇంద్రప్రస్థం వంటి అద్భుత నగరాలను నిర్మించిన విరాట్ విశ్వకర్మ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేతి వృత్తుదారులకు ఆర్థిక మేలు కలిగేలా పథకాలు రూపొందిస్తూ, అభినవ విశ్వకర్మగా రాజధాని అమరావతితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులను సీఎం చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిల్పులు, వృత్తి నిపుణులు, కార్మికులకు ఆద్యుడు విశ్వకర్మ భగవానుడు అని అన్నారు. హిందూ పురాణాల ప్రకారం సత్యయుగంలో దేవతల నివాసానికి స్వర్గలోకం, త్రేతాయుగంలో సువర్ణ లంకను, ద్వాపర యుగంలో ద్వారక నగరాన్ని, కలియుగంలో హస్తినాపురం, ఇంద్రప్రస్థం, పాండవులు నివసించిన మయసభను విశ్వకర్మ నిర్మించారన్నారు. విశ్వకర్మ స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. చేతి వృత్తుదారులకు సీఎం చంద్రబాబు అండగా ఉంటూ, గీత, వడ్డెర, చేనేత, ఇతర వృత్తులకు ఆర్థిక మేలు చేకూరేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. త్వరలో రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టనున్నారన్నారు. అభినవ విశ్వకర్మ సీఎం చంద్రబాబు అని కొనియారు. తెలంగాణాలోని సైబరాబాద్ నగరం



నిర్మించడమే కాకుండా రాజధాని అమరావతి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరందించేలా పోలవరం సహా పలు సాగునీటి ప్రాజెక్టులను సీఎం చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. బీసీల ఆత్మ గౌరవం నిలిపేలా ఆయా సామాజిక వర్గాలకు చెందిన మహానీయుల జయంతులను రాష్ట్ర పండగలుగా నిర్వహిస్తున్నారు. విశ్వకర్మ జయంతిని కూడా రాష్ట్ర పండగగా నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింహపురి వైసీపీ నేతల కొత్త రాజకీయం

**నెల్లూరు :** నెల్లూరు జిల్లా రాజకీయాల్లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేతలు రోజుకొకరు చొప్పున ప్రెస్‌మీట్లు పెట్టి అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో, నిధుల కేటాయింపుల్లో భారీగా అవకతవకలు జరిగాయని, తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయంటూ ప్రకటనలు చేస్తున్నారు. అయితే, చేతిలో నిజంగా ఒక్క కాగితమైనా ఉంటే సాక్షి టీవీ మొదలుకుని సోషల్ మీడియా వరకు భూతద్దంలో పెట్టి రోజుకు వందల వార్తలు, రీల్స్‌తో హోరెత్తించే వైసీపీ ప్రచార యంత్రాంగం.. ఆధారాలు ఉన్నాయని సొల్లు చెబుతూంటే.. ఎవరూ నమ్మడం లేదు.సాధారణంగా ఏ రాజకీయ నేతపైనైనా అవినీతి ఆరోపణలు చేస్తే ప్రజల్లో కొంతైనా చర్చ జరుగుతుంది. కానీ, మంత్రి నారాయణ విషయానికి వస్తే నెల్లూరు ప్రజల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా ఈ ఆరోపణలను విశ్వసించే పరిస్థితి లేదు. నారాయణ విద్యాసంస్థల ద్వారా వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని స్వయంగా నిర్మించిన ఆయన.. రాజకీయాల్లోకి వచ్చి చిల్లర అవినీతికి పాల్పడతారంటే నెల్లూరు నగర ఓటర్లు ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్నారు. ఆపదలో ఉన్నవారికి విద్య, వైద్యం, వ్యక్తిగత ఆర్థిక సహాయం అందించే దాతృత్వ స్వభావం ఆయనదని, ప్రజలకు ఎప్పుడూ ఇచ్చే చేతే తప్ప ఆశించే మనస్తత్వం కాదని నగరంలో బలంగా ఒక ముద్ర ఉంది. అటువంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేతపై బురదజల్లితే అది తిరిగి ఎదురుదెబ్బే కొడుతుందన్న ప్రాథమిక స్పృహ వైసీపీ నాయకత్వానికి కొరవడింది.ఈ ఆరోపణల వెనుక అసలు ఎజెండా రాబోయే నెల్లూరు నగర పాలక సంస్థ సహా జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికలేనని స్పష్టమవుతోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని అన్ని స్థానాలను కోల్పోయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న వైసీపీ.. కేడర్‌లో స్థైర్యం నింపేందుకు, ఉనికిని చాటుకునేందుకు నారాయణపై టార్గెట్ ఫిక్స్



చేసుకుంది. నగర ఓటర్లలో నారాయణకు ఉన్న పట్టును, అభివృద్ధి రూపకర్తగా ఉన్న ఇమేజ్‌ను దెబ్బతీయకపోతే కార్పొరేషన్ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవనే భయం వైసీపీ నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఎటువంటి పూర్వాపరాలు, పత్రాలు లేకుండా కేవలం మీడియా ముఖంగా మైకులు పట్టుకుని బురదజల్లే సరికొత్త రాజకీయ డ్రామాకు తెరతీశారు.విచిత్రమేమిటంటే.. నారాయణపై అవినీతి మరకలు అద్దాలని చూస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వంటి నాయకుల బ్యాక్‌గ్రౌండ్ ఏమిటన్నది నెల్లూరు జిల్లా ప్రజలకు తెలియనిది కాదు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కోర్టు ఫైళ్ల మాయం కేసు నుంచి అక్రమ మైనింగ్, ఇసుక దందాలు, సెటిల్‌మెంట్ల వరకు కాకాణిపై వచ్చిన ఆరోపణలు నెల్లూరు చరిత్రలోనే తీవ్రమైనవిగా నిలిచాయి. మరోవైపు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వ్యవహార శైలి, పెత్తనం గురించి స్థానికంగా కథలు కథలుగా చెప్పుకుంటారు. తమ పాలనలో వేల కోట్ల దోపిడీకి తెరతీసి, ప్రజాధనాన్ని స్వాహా చేశారని విమర్శలు ఎదుర్కొంటున్న ఈ నేతలు.. నేడు నారాయణ నీతి గురించి లెక్చర్లు ఇస్తుండటాన్ని చూసి నెల్లూరు పౌర సమాజం విస్మయం చెందుతోంది.నిరాధార ఆరోపణలతో ప్రత్యర్థులను అప్రతిష్టపాలు చేయాలనే వ్యూహం కొన్నిసార్లు పనిచేయవచ్చు కానీ, ప్రజల్లో నమ్మకం ఉన్న వ్యక్తిపై గుడ్డిగా దాడికి దిగితే అది సెల్ఫ్ గోలే. ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ నారాయణపై విషం చిమ్మే ప్రయత్నం చేయడం ద్వారా వైసీపీ తన మిగిలిన పరువును కూడా పోగొట్టుకుంటోంది.

# కూటమి లోపాలే...వైసీపీకి వరాలా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలు అధికార కూటమి పక్షాలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీలకు పెద్ద సవాలుగా మారతాయని ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ అంచనా వేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల పరిధిలో సీట్ల సర్దుబాటు ఒక ఎత్తయితే.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే వేలాది వార్డులు, పంచాయతీలు, జడ్పీటీసీ స్థానాల్లో స్థానిక నాయకుల ఆశలను సమన్వయం చేయడం అసాధ్యమని జగన్మోహన్ రెడ్డి భావించారు. ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ మూడు పార్టీల నుంచి ఆశావహులు పోటీపడటం వల్ల కూటమిలో అంతర్గత కుమ్ములాటలు వచ్చి, తమకు రాజకీయంగా పెద్దపీట దక్కుతుందని వైఎస్ఆర్‌సీపీ ఆశించింది. అయితే, ఈ ప్రతిపక్ష వ్యూహాన్ని కూటమి అగ్రనాయకత్వం ముందే పసిగట్టి చురుగ్గా అడుగులు వేస్తోంది.గ్రామ స్థాయి నుంచి అసంతృప్తులు రేగకుండా కూటమి పెద్దలు పవర్ షేరింగ్, కో-ఆర్డినేషన్ సూత్రాన్ని అమల్లోకి తెచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన 80:15:5 ఫార్ములాను లేదా స్థానిక బలాబలాల ఆధారంగా సీట్ల పెంపకాన్ని స్పష్టమైన రూట్ మ్యాప్‌తో పరిష్కరించాలని నిర్ణయించారు. పంచాయతీ లేదా వార్డు స్థాయిలో ఏ పార్టీకి బలం ఉంటే అక్కడ ఆ పార్టీ అభ్యర్థికి మిగిలిన రెండు పార్టీలు మద్దతు తెలిపేలా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ అధిష్ఠానం నిరంతరం సమాచార మార్పిడి చేసుకుంటూ, క్షేత్రస్థాయి సమన్వయం దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు.వైఎస్ఆర్‌సీపీ వ్యూహం వెనుక మరో బలమైన కారణం ఉంది. సాధారణంగా స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీలో టికెట్లు దక్కని ఆశావహులు తిరుగుబాటు చేయడం సహజం. ఈసారి కూటమిలో మూడు పార్టీలు ఉన్నందున ఆ తిరుగుబాటు ముమ్మరమై, ఓట్లు చీలిపోయి



తమకు కలిసివస్తుందని జగన్ వర్గం భావించింది. కానీ, కూటమి నాయకత్వం తిరుగుబాటు అభ్యర్థులకు నామినేటెడ్ పదవులు, సొసైటీ బోర్డులు, స్థానిక కమిటీలలో అవకాశాలు కల్పిస్తామని ముందస్తు భరోసా ఇస్తోంది. దీంతో టికెట్ దక్కని నాయకులు కూడా పార్టీ గీత దాటకుండా సర్దుకుపోయేలా కార్యాచరణ సిద్ధమైంది. వైఎస్ఆర్‌సీపీ ఇప్పటివరకు వైఫల్యాలను ఎండగడుతూ కూటమిపై వ్యతిరేకత పెరిగిందని ప్రచారం చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పార్టీకి గట్టి అభ్యర్థులను నిలబెట్టడమే పెద్ద సవాలుగా మారింది. 2024 ఎన్నికల ఓటమి తర్వాత గ్రామ స్థాయిలో క్యాడర్ తీవ్ర నిరాశలో ఉంది. ఈ బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి కూటమిలో చీలికలు వస్తాయని జగన్ ఆశించినా, కూటమి నాయకత్వం మాత్రం ఒకే వేదికపైకి వచ్చి ఐక్యతా రాగం వినిపిస్తోంది. స్థానిక పోరులో కూడా ఏకీకృత ప్రచారం నిర్వహించేందుకు రోడ్‌మ్యాప్ తయారు చేసేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి కూలిపోతుందన్న ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ ఆశలపై కూటమి పెద్దలు పక్కా వ్యూహంతో నీళ్లు చల్లారు. క్షేత్రస్థాయి సమీకరణాలను ముందే బేరీజు వేసుకుంటూ, ఆశావహులను బుజ్జగిస్తూ, పవర్ షేరింగ్ నెరవేరుస్తూ ముందుకు సాగుతుండటంతో వైఎస్ఆర్‌సీపీ ఆశించిన కూటమి కుమ్ములాటల అడ్వాంటేజ్ దక్కేలా కనిపించడం లేదు. ఈ ఎన్నికల్లో విజయం సాధించి తమ పొత్తు బంధం కేవలం ఎన్నికలకే పరిమితం కాదని నిరూపించడానికి కూటమి పక్షాలు సిద్ధమవుతున్నాయి.

## విశ్వకర్మ స్ఫూర్తితో చేతివృత్తిదారుల సంక్షేమానికి కృషి - మంత్రి సవితలి

**విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా మంత్రి సవిత ఘన నివాళులు**



**పెనుకొండ సెప్టెంబర్ 17 తెలుగు స్వరం:** పెనుకొండలో మంత్రి క్యాంపు కార్యాలయంలో విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా గురువారం మంత్రి సవిత విశ్వకర్మ భగవానుడికి ఘన నివాళులు అర్పించారు. శిల్పులు, వృత్తి నిపుణులు, చేతివృత్తిదారులు, కార్మికులకు విశ్వకర్మ భగవానుడు ఆరాధ్య దైవమని ఆమె పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుడి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం అభినందనీయమన్నారు. విజయవాడలో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశ్వకర్మ భగవానుడి స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతివృత్తిదారులు, కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు.గీత, వడ్డెర, చేనేత తదితర సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన వారికి ఆర్థికంగా మేలు జరిగేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. లంకానగరం, ద్వారక, ఇంద్రప్రస్థం వంటి అద్భుత నగరాల నిర్మాణంతో విశ్వకర్మ భగవానుడు నిర్మాణ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచారని అన్నారు.ఆధునిక నగరాల నిర్మాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశేష కృషి చేశారని, సైబరాబాద్‌తో పాటు అమరావతి నిర్మాణానికి ఆయన కృషి చేస్తున్నారని మంత్రి సవిత పేర్కొన్నారు. వృత్తిదారులు, కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల గుండెల్లో మోడీ పదిలం..!!

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కదిరి పట్టణాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం కోసం అంకితభావంతో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను అభినందించారు. పారిశుధ్య కార్మికులు మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ ఎంతో కష్టపడుతున్నారు. వారి సేవలను మనమందరం గౌరవించాలి. పరిశుభ్రమైన కదిరి నిర్మాణం కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదుప్రతి పౌరుడి బాధ్యత. ప్రజల సహకారంతోనే స్వచ్ఛ కదిరి సాధ్యమవుతుందిఅని ఎమ్మెల్యే పేర్కొన్నారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండాతడి చెత్త--పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు. మన ఇల్లు, మన వీధి, మన వార్డు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.స్వచ్ఛత ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి.స్వచ్ఛ కదిరి కోసం ప్రజలు, అధికారులు, పారిశుధ్య కార్మికులు సమన్వయంతో పనిచేయాలిఅని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ స్వచ్ఛ్ ఆంధ్ర కమిషన్ డైరెక్టర్ ప్రవీణ్ భాను , మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'స్వచ్ఛతా హి సేవా' లో భాగమవుదాం..!!






-మొదటిపేజీ తరువాయి

బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. అనంతపురం నగరంలోని డంపింగ్ యార్డ్ లో 3లక్షల టన్నుల ఉండిపోయిందని.. దీనిని పూర్తిగా తొలగిస్తున్నామన్నారు. ఇప్పటికే 2లక్షల టన్నుల చెత్త తీసివేశామని.. త్వరలోనే మిగిలింది కూడా తీసి వేసి ఇక్కడ ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే మిగిలిన స్థలంలో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నా.. ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. నా ఇల్లు, నా వీధి, నా నగరం, నా రాష్ట్రం, నా దేశం పరిశుభ్రంగా ఉండాలనేది ప్రతి ఒక్కరిలో ఉంటేనే స్వచ్ఛ భారత్ సాధ్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రధాని మోదీ లక్ష్యానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, పరిశుభ్రత ప్రాముఖ్యతను తమ పిల్లలకు కూడా నేర్పించాలన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు గ్రామస్థాయి నుంచి జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్, ఎంహెచ్ వో రాజా రవీంద్ర, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## డీజే శబ్దాలతో దద్దరిల్లిన వినాయక నిమజ్జనం

ఘనంగా వినాయక నిమజ్జనం

గంగమ్మ ఒడిలోకి గణేశుడు





**సోమందేపల్లి సెప్టెంబర్ 17 తెలుగు స్వరం:** మండల కేంద్రంలో గురువారం వినాయక నిమజ్జనం డీజే శబ్దాలతో మారుమోగింది. మరి కొంతమంది వినాయక చవితిని ఎంత భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, అదే భక్తితో భజనలు, తప్పేట్లు, తాళమేలాలతో సాంప్రదాయ పద్ధతిలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వినాయక మండపాల వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాల, అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం లడ్డు వేలం పాటలు నిర్వహించారు. షిరిడి నగర్ లో నిర్వహించిన లడ్డూను చిప్స్ రంగప్ప రూ "56 వేలకు, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉన్న వినాయకుడి లడ్డూను పూజారి ప్రసాద్ రూ 45 వేలకు, గీతానగర్ వినాయకుడు లడ్డూను దేవాంగం రాగా క్రిష్టప్ప రూ 43 వేలకు దక్కించుకున్నారు. ఈ సంవత్సరం పలువురు సాంప్రదాయ పద్ధతిలో వినాయక నిమజ్జనం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఎక్కడ ఏ ప్రమాదం జరగకుండా విద్యుత్ శాఖ మధ్యాహ్నం 2 గంటల నుండి విద్యుత్తును నిలిపివేశారు. వాడవాడలా వెలిసిన తమ తమ వినాయకులను చెరువులోని గుంతల్లో ఉన్న నీళ్లలోనే వినాయకులను నిమజ్జనం చేశారు.

## ఉచిత వైద్య శిబిరం



**సోమందేపల్లి సెప్టెంబర్ 17 తెలుగు స్వరం:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం, 25 సంవత్సరాల ప్రజాసేవ చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో వైద్యాధికారి ఓంకార్, ఆయుష్ వైద్యాధికారి అశ్విని కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరం లో దాదాపు 50 మందికి పరీక్షలు చేసి వారికి మందులు అందజేశారు. అనంతరం ప్రజల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటిస్తామని ఆరోగ్య సిబ్బందితో వైద్యాధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ పార్వతమ్మ పర్యవేక్షకుడు రవీంద్ర ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సిహెచ్ఓ లు ఎంపీహెచ్ఏ లు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో విషాదం

-- గుండెపోటుతో వ్యక్తి మృతి

-- డీజే లే కారణమని బంధువులు ఆరోపణ..?



**సోమందేపల్లి సెప్టెంబర్ 17 తెలుగు స్వరం:** వినాయక నిమజ్జనంలో విషాదం చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని సాయి నగర్ కు చెందిన బోయ శ్రీకాంత్ (32) గుండె పోటుతో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసింది. టైల్స్ వేసే పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా వాల్మీకి సర్కిల్ లో విపరీతమైన డీజే ల శబ్దానికి ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడని బంధువులు తెలిపారు. వెంటనే పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. వినాయక మండపాలు నిమర్జనంలో డీజే లు ఏర్పాటు చేయకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నా నిర్వాహకులు డీజేలు ఏర్పాటు చేసి ప్రాణా లను తీయడం శోచనీయమని పలువురు ఆరోపిస్తున్నారు. డీజేలు అధిక శబ్దం పెట్టడం వలనే శ్రీకాంత్ చనిపోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు.

## 29న ప్రభుత్వ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు. ఎం ఈ ఓ సత్యనారాయణ.



**అమరాపురం సెప్టెంబర్ 17, తెలుగు స్వరం,** అమరాపురం మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఎస్ఎంసి మార్గదర్శకాలు 2026 ఆధారంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల సెప్టెంబర్ 29వ తేదీన ఎన్నికల నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాస్ విడుదల చేశారు. గత కమిటీల రెండేళ్ల పదవీకాలం ముగియడంతో నూతన కమిటీల ఎన్నికల కోసం విద్యాశాఖ సమగ్ర శిక్ష షెడ్యూల్ను ప్రకటించింది. ఈ ప్రక్రియను పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర శిక్ష ఏపీసి ప్రభుత్వ ఆదేశాలు అందనున్నాయి. ఎన్నికల పూర్తి షెడ్యూల్ నిబంధనాల ప్రకారం సెప్టెంబర్ 18న పాఠశాల ఆవరణంలో నోటీస్ బోర్డు మీద ఓటర్ల తల్లిదండ్రుల జాబితాను ప్రదర్శిస్తారని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలియజేశారు. సెప్టెంబర్ 25న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటర్ల జాబితా అభ్యంతరాల పరిష్కారం కోసం కోసం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. 29 ఉదయా7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎస్ఎంసి ఎన్నిక మరియు ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం రెండు గంటల నుంచి చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక మధ్యాహ్నం 3 గంటల నుండి కొత్త కమిటీ సభ్యుల ఎన్నిక ప్రమాణస్వీకారం చేస్తారని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు. మండల ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు గ్రామస్తులు పెద్దల సంఖ్యలో పాల్గొని ఎస్ఎంసి ఎన్నికలు విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఇస్లాపురంలో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం





**పెనుకొండ సెప్టెంబర్ 17 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీలోని 1వ వార్డు ఇస్లాపురంలో వినాయక గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన వినాయక నిమజ్జనోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని ప్రార్థించారు. భక్తి గీతాలు, నృత్యాలతో ఉత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. "గణపతి బప్పా మోరియా.. అంటూ భక్తుల నినాదాలతో ఇస్లాపురం మార్మోగింది. ప్రత్యేకంగా అలంకరించిన వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు, కౌన్సిలర్ హనుమంతు, స్థానిక నాయకులు హనుమన్న, దుద్దేబండ శ్రీరాములు, శ్రీహరి, హరి, రవితేజ తదితరులు, నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎర్రగుంటపల్లిలో ఘనంగా పోషణ మాసోస్తవాలు. సిడిపిఓ రహమతీయ.



**అమరాపురం సెప్టెంబర్ 17, తెలుగు స్వరం.** అమరాపురం మండల పరిధిలోని నిద్ర గట్ట పంచాయతీ ఎర్రగుంటపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీ నుండి అక్టోబర్ 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శిశు సంక్షేమ పథకాలు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారి ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల మరియు ప్రతి అంగన్వాడి కేంద్రాలలోని పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు సిడిపిఓ రహమతీయ సూపర్వైజర్ సనక్క కమలమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలింతలు గర్భవతులకు పోషకాహారాన్ని అందించాలని, అంగన్వాడీ కేంద్రాలలో అందించే చిన్నారులకు పోషక పోషకమైనటువంటి ఆహార పదార్థాలను చిక్కిలు, కోడిగుడ్లు మరియు ఇతర ఆహార పదార్థాలను చిన్నారులకు పాలు తదితర వాటిని చిన్నారులకు అందించాలని అంగన్వాడి కార్యకర్తలను ఆదేశించారు. ఈ సమావేశంలో బాలింతలకు మరియు గర్భవతులకు సీమంత కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ రకాల పండ్లను కూరగాయలను తిని ఆరోగ్య కరంగా ఉండాలని మరియు పుట్టబోయే బిడ్డలు కూడా ఆరోగ్యవంతులు గా పుట్టాలని సిడిపిఓ రహమతీయ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీదేవి అంగన్వాడీ కార్యకర్త భారతమ్మ, అనసూయ, కావ్య కరియమ్మ, కమలమ్మ , బాలింతలు, గర్భవతులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురంలో శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు




**అమరాపురం, సెప్టెంబర్ 17: తెలుగు స్వరం.** భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 76వ జన్మదిన సందర్భంగా అమరాపురంలోని స్థానిక విద్యామందిర్ పాఠశాల ఆవరణలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రజా జీవితానికి సంబంధించిన విషయాలను విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణలో వృక్షారోపణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు మరియు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మొక్కలు నాటారు. అలాగే భారత్‌మాత చిత్రపటానికి పుష్పమాల సమర్పించి, దీపప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అమరాపురం మండల అధ్యక్షుడు హెచ్ వి మంజునాథ్ అలాగే మండల కమిటీ నాయకులు నారాయణ చితన్న, సిద్దేశ్వర గౌడ్, ఉమేష్, నాగభూషణ్, లింగేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి వృక్షారోపణ, స్వీట్ల పంపిణీ, దీపప్రజ్వలన వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ జన్మదిన వేడుకలను సామాజిక కార్యక్రమాలతో నిర్వహించారు.

## అట్టహాసంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

-- కేక్ కటింగ్, అన్నదానం ఏర్పాటు




**సోమందేపల్లి, సెప్టెంబర్ 17 తెలుగు స్వరం:** మండల కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ లో గురువారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదినోత్సవ వేడుకలను బీజేపీ మండల అధ్యక్షుడు మంజునాథ్, యువ నాయకులు పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు వేదవ్యాస్ స్వామి హాజరైనారు. బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పతంలో దూసుకుపోతోందని దేశ ప్రజలు మోడీ నాయకత్వంపై ఎంతో నమ్మకం విశ్వాసంతో ఉన్నారని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. దేశ సమైక్యత సార్వభౌమాధిపత్యం కోసం కృషి చేస్తున్న ప్రధాని మోడీ దేశ ప్రజల ఆశీస్సులతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని ప్రజాసేవకు అంకితమై భారతదేశ కీర్తిని పతాక స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా 7 గంటలకుప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి దేవిని ఆశిష్యులు కోరాలని పిలుపునిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పూజారి సురేష్, పూజారి గిరీష్, నాయకులు నిమ్మకాయల ప్రసాద్, ఈదులబలాపురం అంజినప్ప, శ్రీనివాసులు, సతీష్, పల్లి భాస్కర్, గుట్టే గోపి, వడ్డీ మోహన్, హరి, సోమశేఖర్, జనసేన నాయకులు ఎర్రిస్వామి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## గాలివీడులో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు....



**పుట్టపర్తి, సెప్టెంబర్ 17 తెలుగు స్వరం, (బ్యూరో):** మన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రోగులకు బ్రెడ్లు, పండ్లును బీజేపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూగతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా, ప్రస్తుతం దేశ ప్రధానిగా దేశ హితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నరేంద్ర మోదీకి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించిదేశానికి మరింత కాలం సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర యువమోర్చా సంయుక్త కార్యదర్శి రేవనూరు రాజకుమార్, మాజీ జిల్లా అధికార ప్రతినిధి యర్రనాగు భాస్కర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు హరినాథ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ప్రసాద్, శ్రీనివాసులు, కోశాధికారి సురేంద్ర, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పార్ణపల్లి రమేష్ పాల్గొన్నారు.

## గణనాథునికి ఘన వీడ్కోలు...



**పుట్టపర్తి, సెప్టెంబర్ 17 తెలుగు స్వరం, (బ్యూరో)** నంబుల పూలు కుంట మండలంలో వినాయక చవితి పురస్కరించుకొని నాలుగు రోజులుగా గ్రామాల్లో మండపాల వద్ద ఘనపూజలందు కొనికొలువు తీరిన గణనాథునికి గురువారం ప్రజలు కోలాహలంగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా గణనాథుని విగ్రహాలు తరలింపు కార్యక్రమం లో శబరి గిరీశ కోలాట బృందం గురువు వేమయ్యనాగు, ఆధ్వర్యంలో చిన్న పిల్లలచే కోలాటం అదరగొట్టారు. కోలాటం చూసేందుకు పెద్ద ఎత్తున జనం పాల్గొన్నారు. చీమలచెరువు పల్లి గ్రామం నుంచి ట్రాక్టర్ ద్వారా గణనాథునికి ఊరేగిస్తూ చెక్కభజన కార్యక్రమం ద్వారా నంబుల పూకుంటలో ఊరేగింపు చేశారు. పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటైన వినాయకుని మండపం వద్ద ఎండపల్లి ఇందరమ్మ,, ధర్బారెడ్డి, తోపిరెడ్డి ఆది లక్ష్మమ్మ,, తూపిరెడ్డి పుల్లారెడ్డి, వారిచే ప్రజలకుఅన్నదానం చేశారు. బక్కిరెడ్డి వీధిలో పూజలు అందుకున్న గణనాథుని, పెడబపల్లి వీధిలో గిర్వాణిస్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన గణనాథునికి అంగరంగ వైభవంగా ఊరేగింపుతో యువత నృత్యం చేస్తూ రంగులు వేసుకొని బాణసంచాలు పేల్చి వినాయకుని విగ్రహాలను ట్రాక్టర్ ద్వారా గ్రామంలో ఊరేగింపుగా తీసుకొని చెరువులో నీటిలో గణనాథుని విగ్రహాలు మునిగించి వీడ్కోలు చెప్పారు.

## పేద ముస్లిం తల్లి,బిడ్డల చావులకు కారణమైన వారి చర్యలు తీసుకోవాలి..

సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు కేఎస్ శాన్వాస్ డిమాండ్...




**పుట్టపర్తి, సెప్టెంబర్ 17 తెలుగు స్వరం, (బ్యూరో):** శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి అండగా నిలిచిన ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి సి.విరేణుకను వెంటనే ఉద్యోగం నుంచి భర్తరఫ్ చేయాలని.కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కె ఎస్, షానవాజ్ మాట్లాడుతూ గత ఆరు నెలలకు ముందు సింగరాయకొండ లో గల శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్లో చదువుకుంటున్న కనిగిరికి చెందిన 11 సంవత్సరాల తౌషిక్ అనే విద్యార్థి అనుమాన స్థితిలో మరణించాడని దీనికి కారణం ఆ యొక్క కోచింగ్ సెంటర్యాజమాన్యమేనని. తమకు న్యాయం చేయాలంటూ తల్లి మౌలాబీ గత ఆరు నెలలుగా పోరాడుతున్న న్యాయం జరగలేదని నిస్సహాయ స్థితిలో ఆత్మహత్య చేసుకున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం చాలా అన్యాయమని మొద్దు నిద్రలో ఉన్న కూటమి ప్రభుత్వం వెంటనే కోచింగ్ సెంటర్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమండ్ చేస్తోందని తెలియచేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అల్లాబకష్, గాండ్లపెంట మండల అధ్యక్షుడు రామి రెడ్డి, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు అయాజ్, అధ్యక్షుడు సుహైల్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881